## క్రీడా పాఠశాలలో ప్రవేశాలకు ఎంపికలు

**శామీర్‌పేట, జూన్ 20:** తెలంగాణ రాష్ట్ర క్రీడా పాఠశాలలో 4వ తరగతి ప్రవేశాలకు మండల స్థాయి సెలక్షన్స్‌ను సద్వినియోగం చేసుకోవాలని కోరుతూ డీవైఎస్‌వో గురువారం ప్రకటన విడుదల చేశారు. హకీంపేట, ఆదిలాబాద్, కరీంనగర్ పాఠశాల్లో ప్రవేశాలకు మూడు విడుతలుగా మండల స్థాయి, జిల్లా స్థాయి, రాష్ట్ర స్థాయిలో సెలక్షన్స్ నిర్వహిస్తామన్నారు. మండల స్థాయిలో జరిగే పోటీలు ఈనెల 21 నుంచి 25వ తేదీలోపు మండల విద్యాధికారి నిర్ణయించిన తేదీల్లో పోటీలకు హాజరు కావాలని పేర్కొన్నారు. 4వ తరగతిలో ప్రవేశం కోసం 8 నుంచి 9 సంవత్సరాల వయస్సు గల విద్యార్థినీవిద్యార్థులు(01-09-2015 నుంచి 31-08-2016 మధ్య జన్మించిన వారై ఉండాలన్నారు.విద్యార్థులకు సెలక్షన్స్ ఎత్తు, బరువు, 30 మీటర్ల ఫ్లయింగ్ స్టార్ట్, స్టాండింగ్ బ్రాడ్ జంప్, ఫ్లెక్సిబిలిటీ టెస్ట్, 6*10 మీటర్ల షటిల్ పరుగు, వర్టికల్ జంప్, మెడిసిన్ బాల్ త్రో, 800 మీటర్ల పరుగు, మెడికల్ టెస్ట్ నిర్వహించడం జరుగుతుందన్నారు. ఆసక్తి గల అభ్యర్థులు చదువుకున్న పాఠశాలజారీ చేసిన వయస్సు, విద్యార్హత పత్రాలు, పుట్టిన తేదీ ధ్రువ పత్రం మున్సిపాలిటీ లేదా తహసీల్దార్ కార్యాలయాల నుంచి జారీ చేసినవి, 3వ తరగతి ప్రోగ్రెస్‌రిపోర్ట్, పాస్‌పోర్ట్ సైజ్ ఫొటోలు5,ఆధార్‌కార్డు,కులధ్రువీకరణ పత్రం తీసుకుని హాజరు కావాలని సూచించారు.

## రేపు ఉచిత యోగా శిబిరం

**రామంతాపూర్,జూన్20:** అంతర్జాతీయ యోగా దినోత్సవానికి పురస్కరించుకొని రామంతాపూర్ పాలిటెక్నిక్ మైదానంలో పతంజలి యోగా సమితి సంయుక్తంగా ఈనెల 22 తేదీన ఉచిత యోగా శిక్షణాశిబిరం నిర్వహిస్తున్నట్లు తెలంగాణ యోగా టీచర్స్ కోఆర్డినేషన్ కమిటి ప్రధాన కార్యదర్శి దొడ్ల సత్యారెడ్డి తెలిపారు. గురువారం పాలిటెక్నిక్ మైదానంలో ఏర్పాట్లను ఆయన పరిశీలించారు. వివరాలకు 9246 173775 సంప్రదించాలన్నారు.

## అంత్యక్రియలకు ఆర్థిక సాయం

**కీసర, జూన్ 20:** నిరుపేదలకు అండగా ఉంటామని మాజీ ఎంపీటీసీ రమేశ్‌గుప్త అన్నారు. కీసరలో నాయకపు ఆంజనేయులు మృతిచెందాడు. ఆయన కుటుంబాన్ని గురువారం బెలిదే రమేశ్‌గుప్త పరామర్శించి మృతుడి అంతక్రియలకు గాను రూ.5 వేల ఆర్థిక సాయం చేశారు.

## కార్పొరేటర్‌కు కార్తీకేయనగర్ కాలనీవాసుల కృతజ్ఞతలు

**ఉప్పల్, జూన్ 20 :** కాలనీలోని సీసీ రోడ్డు మంజూరు చేయించి, సమస్యలు పరిష్కరించిన నాచారం కార్పొరేటర్ శాంతిసాయిజెన్ శేఖర్‌ను గురువారం కార్తీకేయనగర్ కాలనీవాసులు కలిశారు. ఈ మేరకు కృతజ్ఞతలు తెలియజేసి, పనులు సత్వరం ప్రారంభించేవిధంగా చూడాలని కోరారు. కార్యక్రమంలో కాలనీవాసులు అప్సర్, మోహినుద్దీన్, మల్లారెడ్డి, దేవేందర్, కిశోర్, కులకర్ణి, బాలకిషన్, సతీష్, శ్రీనివాస్‌రావు పాల్గొన్నారు.



రామంతాపూర్ జడ్పీ స్కూల్‌లో విద్యార్థులకు నులిపురుగుల నివారణ మాత్రలు వేస్తున్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



జవహర్‌నగర్‌లో విద్యార్థినికి నులిపురుగుల నివారణ మాత్రలు వేస్తున్న మాజీ మంత్రి, ఎమ్మెల్యే మల్లారెడ్డి



అల్వాల్ పీహెచ్‌సీలో పిల్లలకు నులిపురుగుల నివారణ మాత్రలు వేస్తున్న కార్పొరేటర్ శాంతిశ్రీనివాస్ రెడ్డి

# రక్తహీనతలేని సమాజాన్ని నిర్మిద్దాం..

- పిల్లలకు అల్బెండజోల్ మాత్రలు పంపిణీ
- పాల్గొన్న ఎమ్మెల్యేలు మల్లారెడ్డి, రాజశేఖర్‌రెడ్డి,లక్ష్మారెడ్డి
- పిల్లలకు తప్పక వేయించాలని వైద్యుల సూచన

**జవహర్‌నగర్, జూన్ 20:** చిన్నారుల్లో రక్తహీనతలేని సమాజాన్ని నిర్మాద్దామని, 1-19ఏండ్ల వయస్సు పిల్లలకు నులిపురుగుల నివారణ మందులను తల్లిదండ్రులు వేయించాలని మాజీ మంత్రి, ఎమ్మెల్యే మల్లారెడ్డి పిలుపునిచ్చారు. గురువారం జవహర్‌నగర్ కార్పొరేషన్‌లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే మల్లారెడ్డి హాజరై మాట్లాడుతూ పిల్లల ఎదుగుదలలో లోపం సంభవిస్తే అనారోగ్యం పాలవుతారని, నట్టల నివారణ మందులు వేసుకుంటేనే రక్తహీనత బారిన పడకుండా పుష్టిగా ఉంటారని అన్నారు. అనంతరం జవహర్‌నగర్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు పుస్తకాలు, దుస్తులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మేయర్ శాంతి, డిప్యూటీ మేయర్ రెడ్డిశెట్టి శ్రీనివాస్, మాజీ మేయర్ మేకల కావ్య, కార్పొరేటర్లు, కోఆప్షన్‌సభ్యులు, డాక్టర్ శుష్మ, ప్రిన్సిపాల్ అజామోహినుద్దీన్, మున్సిపల్, దవాఖాన సిబ్బంది పాల్గొన్నారు.

- **రామంతాపూర్:** రామంతాపూర్ జడ్పీ పాఠశాలలో గురువారం ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ బండారు శ్రీవాణి తో కలిసి చిన్నారులకు నులిపురుగుల నివారణ మందులను వేశారు. అనంతరం పిల్లలకు పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫిసర్ సౌందర్యలత,హెడ్ మాస్టర్ లతా,అధికారులు డీఈ చందన,బీఆర్ఎస్ నాయకులు ప్రభాకర్‌రెడ్డి,మాజీ కార్పొరేటర్ జ్యోత్స్న నాగేశ్వర్‌రావు, నాయకులు సర్వబాబు యాదవ్,డాక్టర్ బీవీచారి, ముస్తాక్, జహంగీర్,సూరంశంకర్,చాంద్‌పాష,బోసానిపవన్,ప్రశాంత్‌గౌడ్, శ్రీనివాసరెడ్డి, నర్సింగ్‌రావు,జంగయ్య, నర్సింహ,శ్రీనివాస్‌రెడ్డి,రమేశ్, శ్రీకాంత్‌గౌడ్,రవి, లక్ష్మి, రేణుకా,మహేందర్, మధు,తదితరులు పాల్గొన్నారు.అదేవిధంగా హబ్సిగూడ డివిజన్ వెంకట్‌రెడ్డినగర్ ప్రాథమిక పాఠశాలలో కార్పొరేటర్ కక్కిరేణి చేతన హరీశ్ విద్యార్థులకు నులి పురుగుల నివారణ మందులు వేశారు. కార్యక్రమంలో డాక్టర్ మంజుల, ప్రధానోపాధ్యాయులు సత్యారెడ్డి,సిస్టర్ సువర్ణ, టీచర్లు స్వాతి,ఆశా, నాయకులు సంజయ్‌పటేల్,ఎల్లాచారి,శ్రీనివాస్ పాల్గొన్నారు.
- **మల్కాజిగిరి:** అల్వాల్, వెంకటాపురం డివిజన్‌లలో పిల్లలకు కార్పొరేటర్ శాంతిశ్రీనివాస్ రెడ్డి నులిపుగుల నివారణ మాత్రలు వేశారు.కార్యక్రమంలో డాక్టర్ ప్రసన్న, డాక్టర్ రాజేందర్, ఉమ, బాలమణి,భాగ్య, నాయకులు అనిల్‌కిశోర్, మల్లేష్ గౌడ్, కన్నగౌడ్, సింతలి, ప్రభాకర్, బాలి, శ్రీనివాస్, జనార్దన్, సయ్యద్ మోసిన్, తాజుద్దిన్ పాల్గొన్నారు.



సప్తగిరికాలనీలోని ప్రైమరీ పాఠశాలలో విద్యార్థికి నులిపురుగుల నివారణ మాత్రలు వేస్తున్న ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి

- **కీసర:** భోగారంలోని మహాత్మ జ్యోతిబాపులే బాలుల పాఠశాల విద్యార్థులకు గురువారం ఎంపీటీసీ సింగిరెడ్డి వెంకట్‌రెడ్డి మాత్రలను వేశారు.కార్యక్రమంలో ప్రిన్సిపాల్ శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి శ్రీరాం, ఇందిర, ఉపాధ్యా యులు, విద్యార్థులు ఉన్నారు.
- **నేరేడ్‌మెట్:** నులి పురుగుల నివారణతోనే చిన్నారులు ఆరోగ్యంగా ఉంటారని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ పేర్కొన్నారు. గురువారం వినాయకనగర్ డివిజన్ కార్పొరేటర్ క్యానం రాజ్యలక్ష్మి ఆధ్వర్యంలోని డీఏవి స్కూల్‌లో, నేరేడ్‌మెట్ డివిజన్ కార్పొరేటర్ మీనా ఉపేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో సప్తగిరికాలనీలో, గౌతంనగర్ డివిజన్ కార్పొరేటర్ మేకల సునితారాముయాదవ్ ఆధ్వర్యంలో పట్టన ఆరోగ్య కేంద్రంలో జాతీయ నులి పురుగుల దినోత్సవాన్ని పురస్కరించుకొని విద్యార్థులకు అల్బెండజోల్ మాత్రలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.
- **ఉప్పల్:** చిలుకానగర్ డివిజన్‌లోని ప్రభుత్వ పాఠశాలలో నులి పురుగుల నివారణ మందుల చిలుకానగర్ డివిజన్ కార్పొరేటర్ బన్నాల గీతాప్రవీణ్ ముదిరాజ్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో ప్రోగ్రాం ఆఫీసర్ గీత, ఉప్పల్ మెడికల్ ఆఫీసర్ డా.సౌందర్యలత, సూపర్‌వైజర్ ప్రకాశ్, ప్రధానోపాధ్యాయులు ఆదినారాయణ, నేతలు ప్రవీణ్ ముదిరాజ్, కొండల్‌రెడ్డి, జగన్, శేఖర్, శ్రీనివాస్, హనీఫ్, షహనాజ్, సత్యవతి, శారద, శ్యామ్, తదితరులు పాల్గొన్నారు.
- **మేడ్చల్‌రూరల్:** మేడ్చల్ మండలంలోని రావల్‌కోల్ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో అల్బెండజోల్ మాత్రలను ఆరోగ్య సిబ్బంది పంపిణీ చేశారు.కార్యక్రమంలో శ్రీరంగవరం పీహెచ్‌సీ పీహెచ్ఎన్ మరియమ్మ, ఏఎన్ఎం సత్యమ్మ, ఉపాధ్యాయులు, ఆశకార్యకర్తలు ఉన్నారు.
- **ఘట్‌కేసర్:** పోచారం మున్సిపాలిటీ నారపల్లి పీహెచ్‌సీ పరిధిలో గురువారం 93 శాతం మంది పిల్లలకు నులిపురుగుల నివారణ మందులను వేసినట్లు డాక్టర్ శోభన తెలిపారు. మొత్తం 51వేల,50 మంది పిల్లలను గుర్తించగా,197 కేంద్రాలలో 48వేల,607 మంది పిల్లలకు నులి పురుగుల నివారణ మందులను అందజేసినట్లు ఆమె పేర్కొన్నారు.
- **శామీర్‌పేట:** ఉమ్మడి శామీర్‌పేట మండలంలో నులిపురుగు నివారణ మందులను గురువారం విద్యార్థులు, చిన్నారులకు ఎంపీపీ ఎల్లూభాయిబాబు, జగ్గంగూడ మాజీ సర్పంచ్ విష్ణువర్ధన్‌రెడ్డి పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, ఏఎన్ఎం స్వరూపరాణి, ఆశ కార్యకర్తలు జ్యోతి, చిన్నారులు పాల్గొన్నారు.
- **మల్లాపూర్:** మీర్‌పేట్ డివిజన్ తిరుమలనగర్ కాలనీలోని ప్రభుత్వ పాఠశాలలో ఏఎన్ఎం నాగుభాయితో కలిసి కార్పొరేటర్ జె. ప్రభుదాస్ విద్యార్థులకు నులిపురుగుల నివారణ మాత్రలు వేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్, ఉపాధ్యాయులు, సిబ్బంది, నాయకులు బాల్‌రాజ్, జంపాల్‌రెడ్డి, నరేందర్, తదితరులు పాల్గొన్నారు.మల్లాపూర్ ప్రభుత్వ పాఠశాలలో డాక్టర్ మాధవితో కలిసి విద్యార్థులకు కార్పొరేటర్ దేవేందర్‌రెడ్డి మాత్రలు వేశారు.కార్యక్రమంలో వైద్య సిబ్బంది, ప్రదానోపాధ్యాయుడు యాదగిరిరెడ్డి, శివప్రసాద్, ఆశవర్కర్లు,నాయకులు పాల్గొన్నారు.



భోగారంలోని గురుకుల పాఠశాల్లో విద్యార్థులకు అల్బెండజోల్ మాత్రలను వేస్తున్న ఎంపీటీసీ వెంకట్‌రెడ్డి



మందులు పంపిణీ చేస్తున్న కార్పొరేటర్ గీతా ప్రవీణ్ ముదిరాజ్



శామీర్‌పేటలో నులిపురుగుల నివారణ మందులు వేస్తున్న ఎంపీపీ ఎల్లూభాయిబాబు



పోచారం ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు నులిపురుగుల నివారణ మందులను వేస్తున్న డాక్టర్ శోభన.



మల్లాపూర్ మీర్‌పేట్ డివిజన్ తిరుమలనగర్ పాఠశాలలో విద్యార్థినులకు మాత్రలు వేస్తున్న కార్పొరేటర్ జె. ప్రభుదాస్



మేడ్చల్ మండలంలోని రావల్‌కోల్ గ్రామంలో అల్బెండజోల్ మాత్రలను పంపిణీ చేస్తున్న ఆరోగ్య సిబ్బంది

## పాఠశాలల్లో సమస్యలు పరిష్కరిస్తా..




విద్యార్థులకు పుస్తకాలు, దుస్తులు అందజేస్తున్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

**ఉప్పల్, జూన్ 20:** ప్రభుత్వ పాఠశాల విద్యను బలోపేతం చేయడానికి తమవంతు తోడ్పాటు అందిస్తామని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. నాచారం డివిజన్‌లోని అన్నపూర్ణకాలనీ వెస్లీ పాఠశాలలో గురువారం విద్యార్థులకు పుస్తకాలు, యూనిఫామ్‌లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పాఠశాలలోని సమస్యల పరిష్కారానికి చర్యలు చేపడతామన్నారు. నీరు,టీచర్ల కొరతకు సంబంధించి ఎమ్మెల్యే దృష్టికి రావడంతో సమస్యలేకుండా తగిన చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. అనంతరం విద్యార్థులకు నులిపురుగుల మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రేటర్ బీఆర్ఎస్ నాయకులు సాయిజెన్ శేఖర్, మల్లేష్ యాదవ్, రామచందర్, దాసరి కర్ణ, మారయ్య, ప్రీతిరెడ్డి, రమేష్, శేఖర్‌గౌడ్, ఆశు, బుచ్చన్న, పాండునాయక్, రామరాజు, రాజిరెడ్డి, అశోక్, యాదగిరి, శివ, వెంకట్‌రెడ్డి, పాల్గొన్నారు.

## విద్యుత్ సరఫరాలో ఇబ్బందులు రాకుండా చర్యలు

**మల్కాజిగిరి,జూన్ 20:** విద్యుత్ వినియోగదారులకు ఇబ్బందులు రాకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని మల్కాజిగిరి డివిజన్ కార్పొరేటర్ శ్రవణ్ సూచించారు. గురువారం మల్కాజిగిరి విద్యుత్ శాఖ ఏడీఈ యాదగిరిని కలిసి విద్యుత్ సరఫరాలో ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకోవాలని కార్పొరేటర్ వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ శ్రవణ్ మాట్లాడుతూ రాజీవ్‌గాంధీ నగర్, ఇందిరా నెహ్రూనగర్, ఓల్డ్ మల్కాజిగిరి, విష్ణుపురి, ఓల్డ్ నేరేడ్‌మెట్ తదతర కాలనీల్లో విద్యుత్ సరఫరాకు తీవ్రంగా ఇబ్బందులు వస్తున్నాయన్నారు. విద్యుత్ కనెక్షన్‌లు ఎక్కువగా ఉండడంతో ట్రాన్స్‌ఫార్మర్లపై లోడ్‌పడి ట్రిప్ అవుతున్నాయని అన్నారు. కొత్తగా ట్రాన్స్‌ఫార్మర్లను ఏర్పాటు చేయాలని, కిందకు వెళాడుతున్న విద్యుత్ వైర్లను వెంటనే తొలగించి కొత్త వాటిని వేయాలని అన్నారు. కార్యక్రమంలో వెంకటేష్‌యాదవ్, అమర్, సీతారాం, కృష్ణ, వెంకటకృష్ణ తదితులు పాల్గొన్నారు.



డివిజన్ ఏడీఈ యాదగిరికి వినతి పత్రం అందజేస్తున్న కార్పొరేటర్ శ్రవణ్

## దశలవారీగా అభివృద్ధి పనులు చేస్తాం..

**మల్లాపూర్, జూన్ 20:** మల్లాపూర్ డివిజన్ పరిధిలోని కాలనీలలో దశలవారీగా అభివృద్ధి పనులను చేపడుతున్నట్లు కార్పొరేటర్ పన్నాల దేవేందర్‌రెడ్డి అన్నారు. గురువారం ఆయన డివిజన్ పరిధిలోని నెహ్రూనగర్ కాలనీ బ్లాక్,3 లో అధికారులతో కలిసి సమస్యలపై పర్యటించారు.కాలనీలో డ్రైనేజీ, రోడ్లు, తాగునీరు, విద్యుత్ స్తంభాలు పలు సమస్యలపై బస్తీవాసులు కార్పొరేటర్ దృష్టికి తీసుకువచ్చారు. త్వరలోనే ఈ సమస్యలపై చర్యలు చేపట్టి పరిష్కరించాలని కార్పొరేటర్ ఇంజినీరింగ్, జలమండలి అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో డీఈ రూప, ఏఈ స్రవంతి, జలమండలి మేనేజర్ వేణుగోపాల్, నేతలు లక్ష్మీనారాయణ, వాసుగౌడ్, బుచ్చన్న, రామాంజి, భాసిత్‌ఖాన్, రాజేష్, మురళి, రాము, సుధాకర్, రాము, శ్రీనివాస్, మెండ రఘు, కుమార్, వర్క్ ఇన్‌స్పెక్టర్ భిక్షపతి, తదితరులు పాల్గొన్నారు.



నెహ్రూనగర్ బస్తీలో సమస్యలు తెలుసుకుంటున్న కార్పొరేటర్ పన్నాల దేవేందర్‌రెడ్డి

## విద్యార్థులు శ్రద్ధగా చదువుకోవాలి

**శామీర్‌పేట, జూన్ 20:** విద్యార్థులు ఉపాధ్యాయులు చెప్పిన పాఠ్యాంశాలను శ్రద్ధగా చదువుకున్నప్పుడే ఉత్తమ ఫలితాలు సాధ్యమౌతాయని మహారాజ్ గురుజీ విజయ ప్రతాప్, సంఘ సేవకుడు చందా నాగ భూషణం అన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని లాల్‌గడి మలక్‌పేట గ్రామ పరిధిలోని ఉన్నత పాఠశాలలో పలు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం 10వ తరగతి స్కూల్ టాఫర్స్‌కు ఆర్థిక ప్రోత్సహక నగదు పురస్కారం రూ.10 వేలు అందజేసి సత్కరించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస ప్రభాకర్, గ్రామ పెద్దలు ప్రకాశ్, భానుప్రకాశ్, సురేందర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



విజయ ప్రతాప్ మహారాజ్‌ను సన్మానిస్తున్న ఉపాధ్యాయులు, గ్రామస్తులు


## డ్రగ్స్‌ను తరిమేయాలి



విద్యార్థులకు డ్రగ్స్ నివారణపై అవగాహన కల్పిస్తున్న సీఐ సైదులు

**ఘట్‌కేసర్,జూన్20:** సమాజంలో నుంచి డ్రగ్స్‌ను తరిమేసేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సీఐ సైదులు కోరారు. గురువారం ఘట్‌కేసర్‌లోని హోలీఫేత్ పాఠశాలలోని విద్యార్థులకు డ్రగ్స్ వాడకం వల్ల వచ్చే అనర్థాలపై అవగాహన నిర్వహించారు. ఎవరైనా డ్రగ్స్ అమ్ముతున్నట్లుగాని, తీసుకుంటున్నట్లుగానీ తెలిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ జితేందర్‌రెడ్డి,ఉపాధాయులు, విద్యార్థులు,పోలీసులు పాల్గొన్నారు.

## విద్యార్థులు కష్టపడి ఉన్నత స్థాయికి ఎదగాలి



విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు పంపిణీ చేస్తున్న మేయర్ వెంకట్‌రెడ్డి

**పీర్జాదిగూడ, జూన్ 20:** విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ జక్క వెంకట్‌రెడ్డి సూచించారు. బడిబాట కార్యక్రమంలో భాగంగా గురువారం పర్వతాపూర్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో మేయర్, కార్పొరేటర్లతో కలిసి విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు, నోటుపుస్తకాలను పంపిణీ చేశారు.కార్యక్రమంలో కార్పొరేటర్లు స్వాతి కృష్ణగౌడ్, మహేశ్, బచ్చరాజు, పోచయ్య, నాయకులు , ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## సీవరేజీ పనులు పరిశీలన

**రామంతాపూర్,జూన్ 20:** రామంతాపూర్ డివిజన్‌లోని ఇందిరానగర్‌కాలనీలో మెట్ల గల్లీలో రూ.20లక్షలతో చేపట్టిన సీవరేజీ లైన్ పనులను గురువారం కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్‌రావు పరిశీలించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ గత కొన్నేళ్లనుంచి ఇక్కడి ప్రజలు సివరేజీ లైన్ పెద్దగా కావాలని అధికారులకు ఫిర్యాదు చేశారన్నారు. తాను 450 డయాలైన్ కోసం నిధులు మంజూరు చేయించి పనులు మొదలు పెట్టామన్నారు. త్వరగా పనులు పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో ఏఈ రవీందర్,మేనేజర్ కిషన్,కాలనీ వాసులు పాల్గొన్నారు.



రామంతాపూర్ ఇందిరానగర్‌లో సీవరేజీ పైపు లైన్ పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ శ్రీవాణి

## ఘనంగా పద్మావతి గోదా సమేత ఆలయ బ్రహ్మోత్సవాలు



చక్రస్నానం నిర్వహిస్తున్న పూజారులు


**మల్కాజిగిరి, జూన్ 20:** ఓల్డ్ అల్వాల్‌లోని పద్మావతి గోదా సమేత శ్రీ ప్రసన్న వేంకటేశ్వర స్వామి ఆలయం షష్టమ వార్షిక బ్రహ్మోత్సవాలు వైభవంగా జరిగాయి. గురువారం వేంకటేశ్వర స్వామి వారి ఆలయం షష్టమ వార్షిక బ్రహ్మోత్సవాలలో చక్రస్నానం, పుష్పయాగంను నేత్రపర్వంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ట్రస్ట్ కమిటీ సభ్యులు మురళిధర్‌రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, నర్సింగరావు, స్నేహలత, శ్రీనివాస్‌రావు, శ్రీకర్‌రావు, భూపాల్‌రెడ్డి, కిషన్‌రావు, దేవేందర్‌రెడ్డి, కాంతరావు, జోగిరాం అగర్వాల్, రామ్మోహన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్డు పనులు ప్రారంభం

**మేడ్చల్ కలెక్టరేట్, జూన్ 20 :** దమ్మాయిగూడ మున్సిపాలిటీ పరిధిలోని 9వ వార్డు వాయుశక్తినగర్‌లో రూ.40 లక్షలతో చేపట్టిన సీసీ రోడ్డు పనులను గురువారం చైర్‌పర్సన్ వసుపతి ప్రణీతాశ్రీకాంత్‌గౌడ్, కౌన్సిలర్ సరితావెంకటేశ్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేసిన జిల్లా ఇన్‌చార్జి మంత్రి శ్రీధర్ బాబుకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో దమ్మాయిగూడ మున్సిపాలిటీ వైస్ చైర్మన్ నరేందర్ రెడ్డిపాల్గొన్నారు.

## నీట్‌పై న్యాయ విచారణ జరిపించాలి

**శామీర్‌పేట, జూన్ 20:** నీట్ ప్రవేశ పరీక్షల్లో జరిగిన అవకతవకలపై న్యాయ విచారణ జరిపించాలని సీపీఎం నేతలు డిమాండ్ చేశారు. శామీర్‌పేట తహసీల్దార్ కార్యాలయం ఎదుట గురువారం నిరసన వ్యక్తం చేసి తాసీల్దార్‌కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు రాష్ట్రంలోని అన్ని మండలాల్లో నీట్ ప్రవేశ పరీక్షల అవకతవకలపై న్యాయ విచారణ జరిపించాలని డిమాండ్ చేస్తూ నిరసన వ్యక్తం చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి మల్లికార్జున్, ఎం.కిష్టప్ప, వై.ఎల్లయ్య, ఎం.ప్రభాకర్, ఎన్.శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.



తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేస్తున్న సీపీఎం నేతలు

## పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యత

మేడ్చల్ కలెక్టరేట్, జూన్ 20 : పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యత అని నాగారం మున్సిపాలిటీ 15వ వార్డు కౌన్సిలర్ మాదిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. వార్డు పరిధిలో ఉన్న ఈస్ట్ గాంధీనగర్ రోడ్డు 9లో రోడ్డు పక్కన వేసిన చెత్తను ఆయన స్థానికులతో కలిసి గురువారం తొలగించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాలనీ వాసులు ఎక్కడ పడితే రోడ్డు వేయడం సరికాదన్నారు. ఆరోగ్య పరిరక్షణకు పరిసరాల పరిశుభ్రత అవసరం అన్నారు. రోడ్డు పక్కన చెత్త వేసే వారికి రూ.5వేల జరిమాన విధిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో కాలనీ వాసులు పాల్గొన్నారు.